# ఈ పిల్లకు పెళ్ళవుతుందా?

## శారదా అశోకవర్ధన్

**కొబ్బరాకులతో అందంగా తయారు చేయబడ్డ మంటపానికి పూలతో అలంకరణ దగ్గరుండి చేయిస్తున్న హేమసుందర్, శ్రీనివాస్ చెప్పిన మాటలు విని కుప్పగా కూలిపోయాడు.**

మొగ పెళ్ళివారికి పెట్టుబడుల కోసం ప్రత్యేకంగా పెద్ద సైజులో తయారు చేయించిన లడ్డూలు, సున్నుండలూ, బూందీ గంపలను లోపల గదిలో పెట్టడానికి వెళుతూ భర్తతో ఏదో చెప్పాలని మంటపానికొచ్చిన ప్రసూనాంబ భర్త చెమటలు కక్కుతూ అలా కుర్చీలో చతికిలబడడం చూసి కంగారుగా వొచ్చి శ్రీనివాస్ చెప్పిన వార్త విని, కళ్ళు తిరిగినట్లయి, అక్కడే కూర్చుండిపోయింది విద్యుద్దీపాల తోరణాలను ఇంటిచుట్టూ కట్టిస్తున్న దినేష్ దూరం నుంచి ఈ దృశ్యాన్ని చూసి పరిస్థితేమిటో అర్థంకాక పరుగెత్తుకుంటూ వొచ్చి, శ్రీనివాస్ ద్వారా విషయాన్ని తెలుసుకుని నిశ్చేష్టుడైపోయాడు నిమిషాల్లో వార్త పందిరంతా పాకిపోయింది పన్నలో మునిగి సతమతమౌతున్న వారంతా, మతిపోయిన వాళ్ళలా చలనం లేకుండా వుండిపోయారు గౌరీపూజ చేస్తున్న అవంతి ఒక్క క్షణంలో పూజ ఆపేసి కొయ్యబారిపోయినట్టు కూర్చుంది!

నవ్వుల చిరుజల్లులతో నిండిన ఆ యిల్లూ ఆ పందిరీ, ఒక్క త్రుటిలో విషాదంతో అలుముకు పోయింది గుసగుసలు!

రుసరుసలు!

కనుబొమల ఎగరేతలు!

ఆశ్చర్యంతో తెరుచుకున్న నోళ్ళు!

బుగ్గ నొక్కుళ్ళు!

క్షణంలో వాతావరణం మబ్బు కమ్మిన ఆకాశంలా మారిపోయింది

"పెళ్ళికొడుకు కనబడడంలేదుట!" ప్రతీనోటా ఇదేమాట

సినిమాల్లోకూడా పెళ్ళికూతురు కనబడ్డం లేదని చెవులు కొరుక్కోవడం, పెళ్ళికొడుకు తాలూకు వాళ్ళు కోపంతో, పెళ్ళికూతురి వాళ్ళని నానా మాటలూ అనేసి కోపంతో పందిట్లోంచి వెళ్ళిపోవడం చూశాం కానీ పెళ్ళికొడుకు కనబడ్డం లేదని వొచ్చిన వార్తకి ఎలా రియాక్ట్ అవాలో, ఏం చెయ్యాలో తెలీక తికమక పడిపోయి షాక్‌తిన్నారు పెళ్ళికూతురి తల్లీ, తండ్రీ, అన్నదమ్ములూ, అందరూ!

"అయ్యగారూ! మంటపానికి పూలు చుట్టడం పూర్తయింది మా డబ్బు లిప్పించండి" అని పనివాళ్ళు అడిగేదాకా ఈ లోకంలోకి రాలేదు హేమసుందర్, ప్రసూనాంబ ఈ వార్త వినగానే, దీపాలు పెడుతున్న ఎలక్ట్రీషియన్ కుర్చీలు తెచ్చిన పరిచారకు షావతను కూడా, వాళ్ళ డబ్బులు కూడా ఇచ్చెయ్యమని అడిగారు

"ఉండండి ఇస్తాం ఎమిటా తొందర? ఎక్కడికీ వెళ్ళిపోవడం లేదుకదా మేము" గదమాయించాడు పెళ్ళికూతురు అన్నయ్య శ్రీనివాస్

"ఏమండీ! కార్డులు పంచేశాం ఒక పక్కన వంటలయి పోతున్నాయి టిఫినూ, కాఫీలూ రెడీ కూడా అయిపోయాయి ఇప్పుడు టైము మూడు గంటలయింది! ముహూర్తం నాలుగూ పన్నెండు నిమిషాలకు! అప్పుడే మనం పిలిచిన వాళ్ళంతా పెళ్ళికి రావడానికి తయారవుతూ వుండొచ్చును! ఏ మొహం పెట్టుకుని వాళ్ళనందరినీ పలకరిస్తాం? వొచ్చిన వాళ్ళకి ఏం చెబుతాం? ఈ ఏర్పాట్లకీ వాటికీ ఎంత డబ్బు ఖర్చయింది? అటు డబ్బు పోయి, ఇటు పరువూ పోయి, ఏమిటండీ ఇలా జరిగింది? ఇక మన అవంతికి పెళ్ళవుతుందా? ఎవరు చేసుకుంటారండీ దాన్ని?" ఏడుస్తూ నెత్తీ



నోరూ కొట్టుకుంటూ పిచ్చిదానిలా అయిపోయింది ప్రసూనాంబ

ఈ వార్త మోసుకొచ్చిన పెళ్లికొడుకు మేనమామ, పినతండ్రీ, ఆ దృశ్యాన్ని చూసి కళ్లొత్తుకున్నారు పెళ్లికొడుకు తమ్ముడు దేవేందర్ ఏడుపు మొహం పెట్టాడు కాస్సేపటికి తేరుకుని గడియారం చూస్తూ హేమసుందర్ వంక చూశాడు "అంకుల్! ముహూర్తానికి ఇంక అరగంట వుంద! మిమ్మల్ని చూస్తూ వుంటే నా గుండె తరుక్కుపోతోంది అన్నయ్య ఎందుకిలా చేశాడో అర్థం కావడంలేదు ఇంతకు ముందే అతడు ఎవరినైనా ప్రేమించివున్నా, ఈ పెళ్లి ఇష్టం లేకపోయినా, ముందే చెప్పేసి వుంటే పోయేది అంతేకాని పిరికివాడిలా ఇలా సమయానికి పారిపోవడమూ, మిమ్మల్ని ఇబ్బంది పెట్టడమూ నాకు ఏ మాత్రం నచ్చలేదు అతడి తరపున నేను క్షమాపణ చెప్పుకుంటున్నాను

ఐ. యామ్ వెరీ సారీ" అన్నాడు

హేమసుందర్, ప్రసూనాంబా అతనికేసి దీనంగా చూశారు

"అంతా మా ఖర్మ బాబూ" అంది ప్రసూనాంబ నెత్తికొట్టుకుంటూ

"మీ కభ్యంతరం లేకపోతే ఇదే ముహూర్తానికి మీ అమ్మాయిని నేను చేసుకుంటాను" అన్నాడు దేవేందర్

అతడి మాటలకి అందరూ అతనికేసి చూశారు ఎవ్వరికీ నోట మాట రాలేదు మామూలుగా అయితే, మరో అరగంటలో ఈ అమ్మాయి అతనికి వదినగారై వుండేది వొదిన తల్లితో సమానం అంటారు కానీ ఇప్పుడీమె ?" ఆలోచించలేక కళ్లు తిరిగినట్టయితే, మోకాళ్లమీద గడ్డాన్ని ఆనించి ఆలోచిస్తూ కూర్చున్నాడు హేమసుందర్‌గారు

ప్రసూనాంబ నోట మాటరాక, అవుననాలో కాదనాలో అర్థం కాక, అరగంట క్రితమయితే, మరిదిగా ఆమె కాళ్లకి దండంపెట్టి నిల్చునే వ్యక్తిని ఇప్పుడు భర్తగా భావించి అతడికి దండం పెట్టాలని ఎలా చెప్పాలో అర్థంకాక, అయోమయంలో పడిపోయి స్థంభించి పోయింది ఆమె

పరిస్థితిని అర్థం చేసుకున్న కొందరు సరాసరి ఈ సమస్యని అవంతికే వొదిలేశారు

అవంతి కాస్సేపు బాగా ఆలోచించి తన బావాలను వ్యక్తం చేసింది

"చూడండి! 'బర్త్ ఈజ్.. ఆక్సిడెంటల్!' అన్నారు పెద్దలు! ఒక పిల్లాడు ఈ దేశంలో పుడితే ఇండియన్ అయ్యాడు మరో దేశంలో పుట్టుంటే ఆ దేశస్థుడయి వుండేవాడు అలాగే ఈ ప్రాంతంలో పుడితే మన భాష మాట్లాడుతాడు. మరో ప్రాంతంలో పుడితే ఆ భాషే మాట్లాడుతాడు. అలాగే మనింట్లో పుడతే మనకులం మరో ఇంట్లో పుడితే వారి కులం! అలాగే 'మేరేజెస్ ఆర్ మేడ్ ఇన్ హెవెన్!' అంటారు ఈ పెళ్లి అనుకున్న విధంగా జరిగుంటే అతను నాకు మరిదై వుండేవాడు లేద. కనుక, ఇప్పుడితడు అందరిలాగే ఏమీకాడు కనుక, ఈ ముహూర్తానికి నా పెళ్లి నిస్సందేహంగా ఇతడితో కానిచ్చెయ్యండి! ఇదొక పెద్ద సమస్యగా, నేను మీకు భారంగా కాకూడదు" అంది

అందరి హృదయాలూ తేలికపడ్డాయి

ప్రసూనాంబ సంతోషంతో కూతుర్ని కౌగిలించుకుంది

"అమ్మా! తొందరపడి ఏ నిర్ణయమూ తీసుకోకమ్మా బాగా ఆలోచించుకుని చెప్పు నువ్వు మాకేమీ భారం కాదు' అన్నారు హేమసుందర్‌గారు కండువాతో కళ్లొత్తుకుంటూ

"ఆలోచించుకునే చెప్పాను నాన్నా! మిగతా కార్యక్రమం కానివ్వండి" అంటూ గౌరీ పూజలో నిమగ్నమైంది అవంతి

"బాబూ! దేవేందర్! అమ్మాయి ఒప్పుకుంది' అన్నారు హేమసుందర్ దేవేందర్‌తో

"వెరీగుడ్!" అని "అంకుల్! ఒక్క రిక్వెస్టు! మిగతా విషయాల్లో తేడా ఏమీ లేదు కాకపోతే మీరు నాకొక మోటార్ సైకిల్ కొనివ్వాలి! అదొక్కటే అన్నయ్యతో మీరొప్పుకున్న వాటికన్నా నేను అదనంగా అడుగుతున్నది ఏమీ అనుకోకండి' అన్నాడు

హేమసుందర్ గుండెల్లో రాయి పడింది. ఇప్పటికే ముప్పై వేలూ, ఇరవై తులాల బంగారం, బట్టలూ,

## ప్రశ్నావళి

**కె.వి. కృష్ణారావు, హైదరాబాదు.**

టి.వి.లో రచయితలకి అన్యాయం జరుగుతోంది. నిర్మాతలు మోసం చేస్తున్నారు... దీనికి పరిష్కారం సూచించగలరా ?

* రచయితలని ఎవరు ఎక్కడ మోసం చేయడంలేదు కనుక-టి.వి.లో అన్యాయం జరిగిపోతోందని బాధపడిపోతున్నారు ? బినామీ నిర్మాతలు ఫ్రీగా రాయించుకుని ఎప్రూవ్ చేయించుకుని-సీరియల్స్ నిర్మించేస్తున్నారనీ, వారికి-అలా చేయగల నేర్పు చొరవా వుండడమే అందుకు కారణం అనీ, సబ్జెక్టు చూసి కాక ఇతర లాంఛనాల ప్రాధాన్యంవల్ల ఒక వావీవరసాలేని సీరియల్స్ వస్తున్నాయనీ చెప్పుకుంటున్నారు. నాకు ఆ అనుభవం లేదు ! రచయితలే తమ రచనలని టి.వి.వారికి పెట్టి ఎప్రూవ్ చేయించుకుని-తరవాత నిర్మాతలకి అమ్ముకోవడం- ఒక పద్ధతి-ధైర్యం వుంటే-నిర్మాణం చేబట్టి నిరూపించుకునే ప్రయత్నం చేయడం-మరొకపద్ధతి. ఎవరేనా నిర్మాత అడిగేదు అంతే చాలునని సబ్జెక్టు రాసేయివ్వకుండా వుండడం నేర్చుకోవాలి...ఎన్నాళ్లు రచయితల మీద బడి యీ పేరసైట్లు బ్రతుకుతాయి? ...చూద్దాంమరి యీ కొత్త ప్రసార మంత్రి కాస్త తెలుగొచ్చిన వ్యక్తి కద? ఎలాంటి 'విషయాలు' టి.వి.లో వస్తున్నాయో చూడరా ? ఎవరైనా చెప్పరా ?!

**డి. హరనాథ్, వరంగల్.**

మనిషికి తనపై నమ్మకం లేనప్పుడే దేవుణ్ణి నమ్ముతాడు?


* తనపై నమ్మకం లేనివాడిని దేవుడు కూడ నమ్మడు. స్వశక్తికి దైవబలం సమకూరాలన్న ఆశ అది - అంతే. వినలేదా-తనపని తన ప్రయత్నం తాను చేసుకున్న వాడికే దైవం కూడా చేయూత నిస్తాడని.

స్నేహం కన్న మిన్న లోకాన లేదురా అంటారు. నిజమే. కాని అది డబ్బు విషయం వచ్చేసరికి - అది మారిపోయే అవకాశం వుంది. అలా జరగడానికి కారణం?

* డబ్బుకీ - స్నేహానికి ముడిపెట్టడమే.

**గొట్టాపు దుర్గారావు, గోపాలపురం**

ఆడపిల్ల యింటికి శ్రీ మహాలక్ష్మి లాంటిదె. మరి మగవాడు!



**- కె. రామలక్ష్మి**

* శ్రీ మహాలక్ష్ముడు! (మహాలక్ష్మి కంటే గొప్ప. కట్నం తెస్తాడు కదా!)

**కడార్ల రాజేందర్, జగిత్యాల**

మీ భవిష్యత్తులో మరుపురాని సంఘటన ఏది? పెళ్లిమాత్రం కాదండోయ్!

* 'భవిష్యత్తు'లో మళ్లీ పెళ్లి చేసుకునే ఉద్దేశ్యం లేదయ్యా రాజేంద్ర! 'ఒన్ మాన్ ఒన్ ఉమెన్' వాదిని నేను!!

ఇంటర్ ఫస్టు యియరు చదువుతున్నా, తరవాత ఏం చెయ్యాలి?

* ముందీ పులుసుతో యీ ముద్ద దిగనియ్యవయ్యా! ఇంటర్ అయ్యాక ఆలోచించు

**శ్రీ కొండ నవీన, గూడూరు**

శ్రమకు తగ్గ ఫలితం ఏ దేశంలోనైతే పొందకల్గుతారో అట్టి దేశం నా మాతృ దేశంగా భావిస్తాను.

* మరైతే యింకా గూడూరులోనే వున్నా వేంభాయీ - బయలుదేరు! (ఎటొచ్చీ అలాంటి దేశం ఎక్కడా లేదని వర్తమాన చరిత్ర కోడై కూస్తోంది.)

**డి.యస్.ఎమ్. రావు, మడిచర్ల.**

శుభంగా శోభనం గదిలో, శోకంగా భర్తపోయాక, శృంగారంగా సినిమాల వర్షం పాటలో తెల్లచీర కడతారెందుకూ ?

* సింపుల్. ఆడదాని శరీరంపై లోకువ.

**మహమ్మద్ రఫీ, శ్రీకాకుళం**

వరకట్నం చావులు తగ్గాలంటే?

* అబ్బాయిలకీ అమ్మాయిలకీ కాస్త పౌరుషం పెరగాలి. చదివి సంపాదన ప్రారంభించాకగాని వివాహ ప్రసక్తి తలపెట్టకూడదు. స్వంత కాళ్లమీద నిలబడలేని వాళ్లు - తల్లితండ్రులచాటు వాళ్లు. వాళ్లది ఆధారపడే స్థితి కనుక అడిగే హక్కు వుండదు.

మీ సమాధానాలు చదివి చైతన్యవంతులైన వారిలో నేనొకణ్ని. నిజంగా కట్నం లేకుండ పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నాను. ఒక్క షరతు. పెళ్లికి మీరు వస్తారా?

* ఎవరు రాకపోయినా అని నిర్ణయించుకోవాలి. కట్నం వద్దనుకున్నాను - అని తరవాత దెప్పి చంపడం, 'నేను కనుక యింత త్యాగం చేసి పెళ్లి చేసుకున్నాను - పడి వుండు' అన్న ధోరణి ప్రదర్శించడం కూడా చాలాచోట్ల చూసిన మనిషిని. అంచేత నాకిలాంటి బుల్లి బుల్లి షరతులు కూడా పెళ్లి విషయంలో యిష్టం వుండదు.

**సి.హెచ్. రామారావు, సికింద్రాబాదు**

నిజమైన జీవితం దేన్లో వుంది కె.రా.?

* లాఫ్టర్ లవ్ అండ్ వర్క్, రా.రా!

**డి.వి.ఆర్. రావు, విజయవాడ**

ఈ స్త్రీల పరిస్థితిపై మీ అభిప్రాయం చెప్పండి - అన్నీ వుండి గౌరవం లేకుండా ఎలా బ్రతుకుతున్నారు?

* రావుగారు, స్త్రీ జాతి చరిత్ర చరిత్రలోనే అతి దారుణమైన నియంతృత్వం - చరిత్రలో యిటువంటి స్థితి - ఎవరూ ఎప్పుడూ చూసి వుండరేమో - బహుశా తెలిసీ వుండదు! ఒక బలహీనపువర్గం - ఒక బలమైన జాతిపై యిటువంటి నియంతృత్వం చెలాయించకల్గడం - అది కొనసాగుతూరావడం చాలా భయంకరమైన సత్యం . స్త్రీని అబలగా నిరూపించాలన్న తాపత్రయం దేనికోసమో?!

○

అలమార, మంచాలూ, డైనింగ్ టేబులూ, కుర్చీలూ టీపాయ్, కలర్ టీ వీ. ఇవన్నీ ఇవ్వడానికి తాతలు దిగొచ్చారు ఇతగాడు కొత్తగా మోటారు సైకిలు కూడా అడుగుతున్నాడు అంటే కనీసం మరో ఇరవై వేలు' ఎక్కణ్ణుంచి తేవాలి!"

గుడ్లు తేలేసి గుటకలు మింగుతూ కూలబడ్డారు హేమసుందరు గారు చీరకొంగు నోట్లోకి అడ్డు పెట్టుకుని, వెక్కి వెక్కి ఏడ్చింది ప్రసూనాంబ శ్రీనివాస్, దినేష్‌లు ఈ దృశ్యాన్ని చూడలేక, ఈ సంఘటనలకి తట్టుకోలేక చాటుగా ఒక మూల కూర్చున్నారు విధిని నిందిస్తూ

"పద. మామయ్యా ఎళదాం!" అన్నాడు దేవేందర్ తిరుగుముఖం పడుతూ.

"ఆగండి' మోటారు సైకిల్ ఒక నెలలోగా కొనిస్తాను ఇవి చేతులు కావు, కాళ్లు కాదనకు బాబూ!" బతిమిలాడారు హేమసుందర్‌గారు

"నాకు 'సుజుకి' మోటారు సైకిల్ ఎల్లాటుమెంటు వొచ్చిందండీ' ఒక వారంలోగా డబ్బు కట్టి తీసుకోవాలి" సణిగాడు దేవేందర్

"ఎలాగో చూసుకో బాబూ' లేకపోతే కట్నం డబ్బుల్లోంచి కొనుక్కుని ఏదో చెప్పే లోపలే, "ఆ డబ్బు ఏనాడో పెళ్లి కర్చులకే అయిపోయింది" వెనక్కి మళ్లుతూ అన్నాడు దేవేందర్.

"బాబూ' నా మాట మన్నించు' ఏదో ఏర్పాటు చేసుకో' ఒక నెలలో డబ్బిచ్చేస్తాను" దేవేందర్ చేతులు పట్టుకుని బతిమిలాడు తూన్న తండ్రిని చూసి,

"నాన్నా! ఆడపిల్లని కన్నంత మాత్రాన

## ఈ పిల్లకు పెళ్ళవుతుందా?

ఆత్మాభిమానం చంపుకుని అలా కాళ్లు పట్టుకుని బతిమిలాడఖ్ఖర్లేదు ఈ పెళ్లి నేను చేసుకోను!" నిశ్చలమైన కంఠంతో గట్టిగా చెప్పేసింది అవంతి ఆమె కోపంతో ఊగిపోతోంది దేవేందర్ వైపు అసహ్యంగా చూసింది ఆ చూపులు 'ఛీ!" అన్నట్టుగా వున్నాయి

"అమ్మా' ఏమిటిది?" కూతుర్ని వారించ బోయారు హేమసుందరు గారు

"నాన్నా' అతడు గుణంలేనివాడని నిరూపించాడు ఇతడు డబ్బు మనిషి నని ఋజువు చేసుకున్నాడు ఇటువంటి వారితో వియ్యమందడం మీకు అప్రతిష్ఠ' నాకు తలవంపు' అతణ్ని వెళ్లిపొమ్మనండి ఈ పెళ్లి ఈ రోజు జరగడం లేదని వొచ్చిన వాళ్లకి చెప్పించండి'

నాకు ఉద్యోగముంది' నా బతుకు నేను బతగ్గలను జీవితంలో పెళ్లొక్కటే ముఖ్యం కాదు పెళ్లి అవసరమే కానీ ఇలా గుణహీనులనీ, డబ్బు మనుషులనీ, ఎవర్నో ఒకర్ని కట్టుకుని, కళ్లు మూసుకుని కాలం గడిపే కాలం మారింది' ఆడపిల్ల గొడ్డు లాంటిది కాదు నోరు మూసుకుని పడుండడానికి' పెళ్లి నా కెంత అవసరమో ఆతనికీ అంతే అవసరం' నా ఇష్టం వొచ్చిన మనిషి, నాకు నచ్చినప్పుడు పెళ్లి చేసుకుంటాను లెట్.. హిమ్ గో' అంటూ ఉరుములా అరిచిన అవంతిని చూస్తూ బొమ్మల్లా నిలిచి పోయారు అందరూ

ఆమె గిరుక్కున వెనక్కు తిరిగి లోపలికి వెళ్లిపోయింది

అవమానంతో తల తిరిగి పోతూ వుంటే తలవంచుకుని వెళ్లిపోతున్న దేవేందర్‌ని అందరూ జంతువుని చూసినట్టు చూసేరు

పెళ్లికి వొస్తున్న వాళ్లందరికీ అవంతి స్నేహితులే అక్కడ రాసి పెట్టిన బోర్డుని చూపించారు 'పెళ్లి కాన్సల్ అయింది సారి ఫర్ ది ఇన్‌కన్‌వీనియన్స్' అని'

ఆ రోజు అక్కడి కొచ్చిన వాళ్లంతా అవంతి ధైర్యాన్నీ ఆలోచనల్నీ మెచ్చుకున్న వాళ్లే'

"సహన శీలుడికి ఆగ్రహం వొస్తే తట్టు కోవడం కష్టం అంటారు కానీ "ఆడపిల్ల ఆగ్రహిస్తే' ఇలా అవినీతికి ఎదురు తిరిగితే' మరో దుర్గావతారం'' అన్నారు కొందరు

'కన్యాశుల్కం' పీడ వొదిలింది 'వరకట్నం' బెడద పోవాలంటే, ఆడవాళ్లే ముందుకు రావాలి' అన్నారు కొందరు'

అవంతి తేలిగ్గా నిట్టూర్చింది' మర్నాడు తెరవబోయే యూనివర్సిటీ, స్పెషల్ కోర్సులూ, అప్లికేషన్సూ గురించి ఆలోచిస్తూ, తనకు ఉద్యోగంలో కూడా పనికొచ్చే కోర్సుల గురించి ఆలోచిస్తూ నిద్రలోకి జారుకుంది'

"దీనికింక పెళ్లవుతుందా?' ప్రసూనాంబ ఆలోచిస్తూ ఏ అర్ధరాత్రికో నిద్రలోకి జారుకుంది! కొన్ని వేల ఆడ గొంతుకలు వేసే ప్రశ్న ఇది'

* (సమాధానం సమాజమే చెప్పాలి. అంటే మీరే!)

○